WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 17 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 10, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## సుప్రీం సీజేగా జస్టిజ్ బీఆర్ గవాయ్

సిఫారసు చేసిన కొలీజియం



2

## ఏపీ ఫైబర్ నెట్ ఉద్యోగుల తొలగింపు

APSFL Andhra Pradesh State FiberNet Ltd

2

# జపాన్ చేరుకున్న రేవంత్ బృందం

### ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో-2025లో తెలంగాణ పెవెలియన్





హైదరాబాద్ ఏప్రిల్ 15 (నిఘా న్యూస్): తెలంగాణకు విదేశీ కంపెనీల నుంచి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా పలు శాఖల అధికారులతో కలిసి ఆయన జపాన్ పర్యటనకు వెళ్లారు. బుధవారం నుంచి 22 వరకు ..మిగతా 2లో

# యూరప్‌కు బయలుదేరిన బాబు



### వారం పాటు విదేశీ పర్యటన

**అమరావతి ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనకు వెళుతున్నారు. బుధవారం రాత్రి 9 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి చేరుకుంటారు. అక్కడి నుంచి విదేశీ పర్యటనకు వెళ్తారు. చంద్రబాబుతోపాటు ఆయన సతీమణి భువనేశ్వరి, లోకేశ్ దంపతులు వెళుతున్నారు. ఈ పర్యటనలోనే ఈనెల 20న చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోనున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం ప్రతినిధులకు విజయవాడలో ముఖ్యమంత్రి విందు ఇవ్వనున్నారు. అనంతరం గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి ఢిల్లీకి వెళ్తారు. అక్కడి నుంచి బయల్దేరి యూరప్ పర్యటనకు వెళతారు. చంద్రబాబు కుటుంబంతో కలిసి ..మిగతా 2లో



## లక్షకు చేరువైన బంగారం ధర

**న్యూఢిల్లీ ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న వాణిజ్య మార్పులు భారత మార్కెట్‌పై భారీ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 24 క్యారెట్ల బంగారం ధరలు ..మిగతా 2లో

# గచ్చిబౌలి భూముల్లో... జైలు నిర్మాణం!

## నిబంధనలు అతిక్రమించిన అధికారులను జైల్లో వేస్తాం



భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని చెట్ల నరికివేత గురించే తమ ఆందోళన అని స్పష్టం చేసిన సుప్రీం కోర్టు

సీఎస్‌ను కాపాడాలనుకుంటే

వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పండి

మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం

నాలుగు వారాల్లో పునరుద్దరణ నివేదిక సమర్పించాలని ఆదేశం

పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన ధర్మాసనం

స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి

తదుపరి విచారణ మే15కు వాయిదా

జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ

**న్యూఢిల్లీ ఏప్రిల్16 (నిఘా న్యూస్):** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని, ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని ..మిగతా 2లో





## నేడు రాష్ట్రాన్ని నిలబెడితే... రేపు దేశాన్ని నిలబెడతాం

### గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతో పెరిగిన అప్పుల కుప్ప

### అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

### 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ

**అమరావతి ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని, స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ..మిగతా 2లో



## గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు

అడవుల తరహాలోనే గచ్చీబౌలి భూములు

తాత్కాలిక నివేదిక ఇచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ

2

## అమరావతిలో సచివాలయ నిర్మాణం

టెండర్ల ఖరారు

2

## వక్ఫ్ రాజ్యాంగబద్ధతపై ... సుప్రీం విచారణ

స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ

విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం





**న్యూఢిల్లీ ఏప్రిల్16 (నిఘా న్యూస్):** వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖల్కైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో ..మిగతా 2లో

# భారత్‌కు రానున్న జేడీ వాన్స్

### సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్



**వాషింగ్టన్ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం దిల్లీ, జైపూర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ..మిగతా 2లో

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల... విశ్వాసం కోల్పోయిన రేవంత్



సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు మాట వినడం లేదని స్వయంగా ఒప్పుకున్న రేవంత్

మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

2



## అక్రమ వలస దారులకు... బంపర్ ఆఫర్

### స్వీయ బహిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన

### విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి

**వాషింగ్టన్ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** అక్రమ వలస దారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లు కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం తాజాగా వారికి ఓ బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతనికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ..మిగతా 2లో

## జపాన్ చేరుకున్న రేవంత్ బృందం

మొదటి పేజీ తరువాయి...

ఈ బృందం జపాన్‌లో పర్యటించి, 23న ఉదయం రాష్ట్రానికి రానుంది. టోక్యో, మౌంట్ ఫుజీ, ఒసాకా, హిరోషిమాలో ముఖ్యమంత్రి బృందం పర్యటిస్తుంది. ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో సమావేశమవుతుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై జపాన్ కంపెనీలతో సీఎం బృందం చర్చలు జరుపుతుంది. పర్యటనలో భాగంగా ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో-2025లో తెలంగాణ పెవెలియన్‌ను ప్రారంభిస్తారు. జపాన్ వెళ్లేందుకు మంగళవారం సాయంత్రమే సీఎం బెంగళూరుకు వెళ్లారు. బుధవారం ఉదయానికి ఆయన జపాన్‌లోని నారిటా విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం భారత రాయబారితో అతిథ్య భేటీలో పాల్గొంటారు. టోక్యోలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో నిర్వహించే సమావేశాల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. టోక్యోలో ఉన్న గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం టోక్యో గవర్నర్‌తో మర్యాదపూర్వక సమావేశమవుతారు. ఆ తర్వాత ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో పరిశ్రమల ప్రతినిధులతో భేటీ అవుతారు. అనంతరం టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ తదితర కంపెనీల సీఈవోలతో వేర్వేరుగా సమావేశమవుతారు. జపాన్ ఓవర్సీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రతినిధులతో సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సుమిదా రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు. టోక్యో నుంచి ఒసాకా వెళ్తారు. అక్కడ మౌంట్ ఫుజీ ప్రాంతాన్ని, అరకురయామా పార్క్‌ను సందర్శిస్తారు. ఒసాకాలోని కిటాక్యూషు సిటీకి వెళ్తారు. అక్కడి మేయర్‌తో సమావేశమవుతారు. ఎకో టౌన్ ప్రాజెక్టుకు సంబంధించిన సమావేశంలో పాల్గొంటారు. మురసాకకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం అండ్ ఎకో టౌన్ సెంటర్లను సందర్శిస్తారు.ఒసాకాలోని యుమెషిమాలో వరల్డ్ ఎక్స్‌పో-2025లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ఒసాకా రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు.

## వక్ఫ్ రాజ్యాంగబద్ధతపై ... సుప్రీం విచారణ

మొదటి పేజీ తరువాయి...

సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడిరచారు. మరోపక్క ప్రభుత్వం ఏర్పాటు- చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడిరచింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ర%ఝ%, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల... విశ్వాసం కోల్పోయిన రేవంత్

హైదరాబాద్ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలమవుతోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా విశ్వాసం కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి స్వయంగా చేసిన వ్యాఖ్యల ద్వారా ఆయన నిరాశ, నిస్పృహ స్పష్టంగా ప్రతిఫలించిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని, ప్రభుత్వ పనుల పట్ల ఆసక్తి లేకుండా ఉన్నారని, అలాగే విపక్షాల విమర్శలకు తగిన సమాధానం ఇవ్వడం లేదని పేర్కొనడమంటే, సీఎల్పీపై ఆయనకు ఉన్న అవిశ్వాసాన్ని స్పష్టంగా సూచిస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ఎద్దేవా చేశారు. కేబినెట్ అనేది సమిష్టి బాధ్యతతో పనిచేయాల్సిన వ్యవస్థ. కానీ ప్రస్తుతం ప్రభుత్వంలో ఆ సమిష్టి బాధ్యత అనేది కనిపించడం లేదని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ఏఐసీసీ పరిశీలకురాలు మీనాక్షి నటరాజన్ ఒక రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ కనుసన్నల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న అభిప్రాయం రోజురోజుకు బలపడుతోందని అభిప్రాయపడ్డారు. గత 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రతి అక్రమ, అవినీతి కేసుల్లో విచారణ సంఘాలు మూడడుగులు ముందుకు, ఆరడుగులు వెనక్కి నడుస్తున్నాయంటూ ఎద్దేవా చేశారు. కారణం ఢిల్లీలో దోస్తీ చెన్నైలో చెలిమి, నామ్ కే వాస్తేగా గల్లీలో కుస్తీ. ఇదే బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య నడుస్తున్న వ్యవహారమంటూ అభివర్ణించారు. త్వరలో జరగబోయే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న కార్పొరేటర్లు %-% తమ అంతరాత్మ ప్రకారం ఓటు వేయాలని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కోరారు. ఎంఐఎంను ఓడించాలంటే ఇదే అసలైన సమయమంటూ పిలుపు నిచ్చారు.

## యూరప్‌కు బయలుదేరిన బాబు

మొదటి పేజీ తరువాయి...

విదేశీ పర్యటనకు ఈ నెల 20వ తేదీన చంద్రబాబు పుట్టినరోజు కాగా.. అక్కడే కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు చేసుకోనున్నారు. ఈ నెల 22వ తేదీన ఆయన యూరప్ నుంచి తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు. హస్తినలో 23న కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది.. చంద్రబాబు వ్యక్తిగత పర్యటనపై యూరప్ వెళుతున్నారు. ఇవాళ చంద్రబాబు ఉదయం 10.45 గంటలకు సచివాలయానికి వెళ్లారు.. అక్కడ 16వ ఆర్థికసంఘం సభ్యులతో భేటీ అయ్యారు. సాయంత్రం 4 గంటలకు ఉండవల్లి నివాసానికి వెళ్తారు.. ఆ తర్వాత రాత్రికి కేంద్ర ఆర్థిక సంఘం ప్రతినిధులకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం విదేశీ పర్యటనకు వెళుతున్నారు.

# గచ్చిబౌలి భూముల్లో జైలు నిర్మాణం!

మొదటి పేజీ తరువాయి...



తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు. ఎంతకాలంలో చేస్తారు. జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు

### అడవుల తరహాలోనే గచ్చీబౌలి భూములు

### తాత్కాలిక నివేదిక ఇచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ

న్యూఢిల్లీ ఏప్రిల్16 (నిఘా న్యూస్): తెలంగాణలో గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా కేంద్ర సాధికారిక కమిటీ ఒక కీలక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పలు సూచనలు, సిఫార్సులతో పాటు పర్యావరణం, అడవుల పరిరక్షణపై గాఢమైన దృష్టిని వెల్లడిరచింది. గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసిన సీఈసీ, తుది నివేదిక కోసం అటవీ సర్వే అనంతరం నాలుగు వారాల గడువు కోరింది. సీఈసీ నివేదిక ప్రకారం, హైకోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు గచ్చిబౌలి భూములపై ఎలాంటి కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదు. ఇది పర్యావరణానికి గల ప్రమాదాన్ని తక్షణమే నివారించేందుకు తీసుకున్న ప్రాథమిక చర్యగా పేర్కొనవచ్చు. అటవీ లక్షణాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అటవీ శాఖ, పర్యావరణ నిపుణులు, ఐటీ-, రిమోట్ సెన్సింగ్ నిపుణులతో కూడిన కమిటీని పునఃఆయోజించాలంటూ సిఫార్సు చేసింది. అలాగే, గ్రామీణ,పట్టణ భూ గతుల మధ్య స్పష్టత తీసుకురావాల్సిన అవసరాన్ని సూచించింది. తెలంగాణ స్టేట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ పర్యావరణ అంచనా నివేదికను ఉద్దేశపూర్వకంగా నివారించిందని సీఈసీ ఆరోపించింది. ఇది గచ్చిబౌలి భూముల అభివృద్ధిపై సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు- భావించవచ్చు. దీనిపై దావాలకు సంబంధించి పూర్తి స్థాయి ఆడిట్ అవసరం అని కమిటీ స్పష్టం చేసింది. గచ్చిబౌలిలో ఉన్న జంతువులు, పక్షులు, సరస్సులు వంటి పర్యావరణ అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాంతాన్ని పర్యావరణ రక్షిత ప్రాంతంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేసింది. అంతేకాకుండా, చెట్లు తొలగించిన యంత్రాలను జప్తు చేసి, తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సరైన అంచనా లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదని సీఈసీ పేర్కొంది. అందువల్ల, అభివృద్ధి కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించింది. భూమిపై హక్కు నిర్ణయించేవరకు టీ-జీఐఐసీ చేసే గుత్తేదారీ, లీజు, లావాదేవీలపై స్టే విధించాలని సిఫార్సు చేసిన సీఈసీ. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, యూనివర్సిటీకి మురుగు కలుపుదల 12 నెలల్లో ఆపాలని సూచించింది. భూకబ్జా ఆరోపణల పై ప్రత్యేక విచారణ కమిటీ నియమించాలని సీఈసీ కోరింది.

## లక్షకు చేరువైన బంగారం ధర

మొదటి పేజీ తరువాయి...

రూ.1,650 పెరిగి 10 గ్రాములకు రూ.98,100కు చేరాయి. ఇదే సమయంలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా రూ.1,650 పెరిగి రూ.97,650 స్థాయికి చేరుకుంది. ఈ ధరలు ప్రస్తుతం ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా చైనా వాణిజ్య సంబంధాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అనేక మంది కూడా సురక్షితమైన బంగారం పెట్టుబడులపైన ఫోకస్ చేస్తున్నారు.

## సుప్రీం సీజేఐగా జస్టిజ్ బీఆర్ గవాయ్

### సిఫారసు చేసిన కొలీజియం

న్యూఢిల్లీ ఏప్రిల్16 (నిఘా న్యూస్): భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

## భారత్‌కు రానున్న జేడీ వాన్స్

మొదటి పేజీ తరువాయి...

ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్- అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా సెకండ్ లేడీగా తెలుగమ్మాయి..**

**ఉషా వాన్స్‌ది ఆంధ్రానే!**

ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

APSFL
Andhra Pradesh State FiberNet Ltd.

## ఏపీ ఫైబర్ నెట్ ఉద్యోగుల తొలగింపు

అమరావతి ఏప్రిల్ 16(నిఘా న్యూస్): ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పులో కూరుకు పోవడంతో పాటు కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5,400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా దాదాపు రూ.500 కోట్లు అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడిరది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## అక్రమ వలస దారులకు... బంపర్ ఆఫర్

మొదటి పేజీ తరువాయి...

ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్, ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే, తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే, సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

## అమరావతిలో సచివాలయ నిర్మాణం

అమరావతి ఏప్రిల్ 16(నిఘా న్యూస్): రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లను జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు -టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ల షెడ్యూల్‌లో పేర్కొంది.రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు-, ఏడీబీ, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు- రుణాలుగా సమకూర్చాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు- మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటి విడత రుణంతోనే సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది.

# నేడు రాష్ట్రాన్ని నిలబెడితే రేపు దేశాన్ని నిలబెడతాం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే, రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి పంచాయితీ రాజ్ మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంత ముందుకు వెళుతున్నా, గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం బాగ్ అంబర్ పేట్ డివిజన్ తురాబ్ నగర్ అంగన్ వాడీ కేంద్రంలో భారత రాజ్యాంగ పీఠిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి జాయింట్ కన్వీనర్ అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాల కో కన్వీనర్ వర్కల శ్రీకాంత్, బాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు చుక్క జగన్, జయంతి ఉత్సవాల కన్వీనర్ జి.శ్రీనివాస్, బిజెపి నగర నాయకులు నాగరాజు చారి, శివ, రాజు, రవీందర్, శ్రీనివాస్ గౌడ్ నరేందర్ యాదవ్ బస్తి నాయకులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):*

## పిజెఆర్ స్టేడియంలో చలివేంద్రం ఏర్పాటు




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందా నగర్ లోని పిజెఆర్ స్టేడియం చలివేంద్రం ఏర్పాటు చేశారు. బుధవారం చందా నగర్ స్టేడియంలో చలివేంద్రంను హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రారంభించారు. క్రీడాకారులతో పాటు స్టేడియం పరిసరాల ప్రాంతాలకు చెందిన ప్రజల దాహార్తి తీర్చేందుకు గత 10 సంవత్సారాలుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కొండ విజయ్ తెలిపారు. అనంతరం స్టేడియం గేట్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లిఫ్ సభ్యులు తొపుగుండ మహిపాల్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సిందికేరి రాజశేఖర్, శాంతి భూషన్ రెడ్డి, మారం ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## ధైవ దర్శనానికి వెళ్లి అనంత లోకానికి..!

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నరసమ్మ



**కంగ్టి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంగ్టి గ్రామంలో తీర్థం యాత్ర విషాద యాత్రగా మారింది. రోడ్డు దాటుతుండగా గ్రామానికి చెందిన కురుమ నర్సమ్మ(58) రామేశ్వరం తీర్థం యాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో తమిళనాడు వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలై హాస్పిటల్ ల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది.కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కంగ్టి గ్రామానికి చెందిన కురుమ నర్సమ్మ(58)కాలనీ వాసులతో రామేశ్వరంకు వెళ్లారు. ధైవ దర్శనం అనంతరం తిరిగి వస్తున్న సమయంలో వారు తీసుకెళ్లిన వాహనాన్ని ఓ హోటల్ వద్ద టీ తాగడానికి ఆపి రోడ్డు దాటుతుండగా వెనక నుండి వచ్చిన వాహనం ఢీ కొట్టడంతో మహిళా తలకు తీవ్ర మైన గాయలైయ్యాయి. హుటాహుటిన హాస్పిటల్ కు అంబులెన్సులో తరలించరాని చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్ఐ విజయ్ పేర్కొన్నారు.ప్రమాదంలో చనిపోయిన విషయాన్ని అక్కడి పోలీసులు సమాచారం అందించడంతో వాహన దారుడిపై కేసు నమోదు చేశామని విజయ్ తెలిపారు.తమిళనాడు పోలీసుల సహాయంతో డెడ్ బాడీని ఖేడ్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి పోస్ట్ మార్టం నిర్వహించమన్నారు. మృతురాలికి ముగ్గురు కుమారులున్నారు.

## కళ్యాణపురిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



**ఉప్పల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్ లో కళ్యాణపురి లోని సర్వే నెంబర్ 789 లోని ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణి రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐలు సామ్సన్ పాల్, ఎం,అశ్విని గౌడ్,జూనియర్ అసిస్టెంట్ ఎన్,నాగలక్ష్మి, ఎం.అలివేలు, రెవెన్యూ సిబ్బంది సత్యనారాయణ, స్వామి,భారీ పోలీసు బందోబస్తు నడుమ జేసీబీల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. మూడు గదులు ,కాంపౌండ్ వాల్ లను నేలమట్టం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములను ఎవరు ఆక్రమించిన, ఆక్రమించేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి విక్రయానికి పాల్పడ్డ నిర్మాణాలు చేసిన ఊరుకునే ప్రసక్తే లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

# ఉపాధి లేక వ్యసనాలకు బానిసలవుతున్న యువత

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్



**రామన్నపేట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వ్యాప్తంగా టాక్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పై అదేవిధంగా ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు నిరుద్యోగాన్ని రూపుమాపాలని ఏడు రోజులపాటు సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర రెండవ రోజు రామన్నపేట మండలం యెల్లంకి గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయిని నివారించడంలో, ఆన్లైన్ బెట్టింగులను రద్దు చేయడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చిన్న చూపు చూస్తున్నారు అని అప్పుడప్పుడు నివారణ చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని వారు అన్నారు. అనేక మంది యువత ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగులకు డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని కుటుంబాలకు భారంగా మారుతున్నారని ప్రభుత్వాలు చేయవలసిన పనిని డివైఎఫ్ఐ చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు కూడా గంజాయి డ్రగ్స్ పాకిందని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టి డ్రగ్స్ గంజాయిని నిర్మూలన కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు ప్రభుత్వాలు నిరంతర అవగాహన సదస్సులు దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. అనేక మంది నిరుద్యోగులు గ్రామాలలో ఉపాధి అవకాశాలు లేక ఉంటున్నారని వారికి ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించక పోవడంతో చెడు అలవాటులకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారు అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు రోజుల పాటు సాగుతున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, జిల్లా కమిటీ సభ్యులు, దుబ్బాక జగన్, శానగొండ రాము,ఎండి సోహెల్, బండారు శ్రవణ్, జోకు మహేష్, రామన్నపేట మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కర్రె సంతోష్, కన్నబోయిన రాజలింగం, తాటిపాముల మహేష్, తాటిపాముల గిరి, బండ్ల పవన్ కళ్యాణ్, తాటిపాముల ఉదయ్, తాటిపాముల నవీన్, తాటిపాముల చిన్న నవీన్, కన్నబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వలిగొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని డి. ఆర్.డి.ఎ.సెర్ఫ్ ఆధ్వర్యంలో ఐ కె పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సంగెం, వర్కట్పల్లి గోకారం, జాలు కాలువ,బుర్లగడ్డ,(గొల్నేపల్లి) నెమలి కాలువ, లోతుకుంట, నర్సాయి గూడెం, లింగరాజుపల్లి, అక్కంపల్లి, నాతాల్లగూడెం, మాందాపురం, రెడ్ల రేపాకలో, ప్రారంభం చేయడం జరిగింది. రైతులు పై నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం ప్రకటించిన ధరను పొందాలని వలిగొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ భీమా నాయక్ తెలిపారు. రైతులు కాంటవేయుటకు గానే రైతు కుప్పకు సంబంధించిన ఫోన్ నెంబర్ అనుసంధానం అయిన ఆధార్ కార్డు బ్యాంకు వ్యక్తిగత పాస్ బుక్ భూమి కాగితాలు జిరాక్స్ ఇవ్వాలని అలా ఇస్తేనే కాంట వేయడం జరుగుతుందని అలాగే వెంటనే ట్యాబ్ ఎంట్రీ కూడా చేయడం జరుగుతుందని ఏపీఎం జానీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సంజీవరెడ్డి జంగారెడ్డి ఉండాడి సత్యనారాయణ మల్లారెడ్డి మీసాల శేఖర్ నూతి రమేష్ రాజ్ తుర్కపల్లి సురేందర్ గుండు జానయ్య మధ్యల సందీప్ జలంధర్ రెడ్డి పాశం సత్తిరెడ్డి మల్లేశం మోటార్ నరసింహ యాదిరెడ్డి పుసంగి రాములు సోమిరెడ్డి గ్రామ సంఘం అధ్యక్షురాలు సాలమ్మ స్వరూప తిరుపతమ్మ వసంత రోజా రేణుక రాణి లలిత యాదమ్మ పంచాయతీ కార్యదర్శులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఏ.పి.ఎం.సీ.సీ.లు రవీందర్ అశోక్ వి.వో.ఏ.లు బాలమణి, పెంటయ్య, నిర్మల, ఇందిరా, వైష్ణవి, మంగ జంగయ్య, సంతోష, రమణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కల్పించిన మహా నీయుడు

### పాదయాత్రలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్




**డోర్నకల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల సంక్షేమం బడుగులకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అలాంటి మహనీయుడుని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మరవ కూడదని ఏఐసీసీ పీసీసీ ఆదేశాలతో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్ రామచంద్రు నాయక్ నాయకత్వంలో గ్రామ గ్రామన పాదయాత్ర ద్వారా ప్రజలకు అంబేద్కర్ సేవలను వివరిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని చాప్లా తండా ఉయ్యాలవాడ గుర్రాలకుంట గ్రామాలలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ శత జయంతి సందర్భంగా రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాల సంక్షేమం రిజర్వేషన్ కల్పించిన ఆనాటి మహనీయుడు అంబేద్కర్, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ప్రతి గ్రామానికి సిసి రోడ్లు రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ రైతు భరోసా వడ్లకు బోనస్ కల్పించారని గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వంలో ఏ ఒక్క గ్రామానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలతో ఇంటిని నిర్మిస్తామని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో చాపల తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర లక్ష్మణ్ ఉయ్యాలవాడ గ్రామ అధ్యక్షుడు రామారావు, గుర్రాలకుంట గ్రామ అధ్యక్షుడు మాలోత్ మాన్సింగ్, సమన్వయకర్త రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డిఎస్ జగదీష్, కాసం శేఖర్, మండల ఎస్టీ సెల్ నాయకులు ఆంగోత్ వెంకన్న, హనుమ, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం



**వలిగొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** లింగరాజుపల్లిలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ గోలనుకొండ శోభ ఆధ్వర్యంలో పోషణ పక్షం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్వైజర్ గోద ధనమ్మ, సాధికారిక భార్గవి పాల్గొని మాట్లాడుతూ గర్భిణి అని తెలియగానే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు వచ్చే వరకు వేయి రోజుల్లో అదే గోల్డెన్ డేస్ అంటారని అన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు నమోదైనప్పుడు బరువు కంటే డెలివరీ టైం వరకు 12 నుండి 14 కేజీల బరువు పెరగాలి ఐరన్ టాబ్లెట్లు క్యాల్షియం టాబ్లెట్లు మంచి పోషకాహారం గల ఫుడ్ తీసుకోవాలని మనకు అందుబాటులో దొరికే ఆకుకూరలు ఖర్జూరాలు ఐరన్ లభిస్తుంది క్యాల్షియం పాలు, గుడ్లు, చేపలు అలాగే ఆకు కూరలు తక్కువ ఖర్చులతో ఎక్కువ లాభాలు అందించే కూరగాయలు లభిస్తున్నాయి. వాటిలో ఎన్నో మనకి అందుబాటులో లభించే కూరగాయలు ఐరన్ క్యాల్షియం విటమిన్స్ లభిస్తాయి కడుపులో బిడ్డ కు తల్లికి సరిపడా ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ బరువు పెరిగితే బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు అంగన్వాడిలో వండి పెట్టే ఆకుకూరలతో పప్పు గుడ్డు పాలు ప్రతిరోజు అంగన్వాడి కి వచ్చి తినాలని అన్నారు. అలాగే బాలింత కూడా ఐరన్ టాబ్లెట్, క్యాల్షియం తప్పకుండా ఆరు నెలల వరకు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు సునీత వసంత, బాల విజయ, కలమ్మ, పుణ్యవతి, మహేశ్వరి, శ్రీలత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ మాల్ లో ప్లే జోన్ ప్రారంభం

### హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** చిన్నారుల ఆట విడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ అప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే సబితా రెడ్డి జల్పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి ప్రదాత అని జల్పల్లి మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ అన్నారు. వాదే ముస్తఫా బస్తీలో రూ.67 లక్షల నిధు లతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉందని ఎమ్మెల్యే సబితా రెడ్డికి విన్నవించుకుంటే వారంలోపే ఆ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. నిజంగా సమస్య ఉందని గుర్తించి ఏమీ ఆలోచించకుండా వెంటనే నిధులు ఎంత అవసరమో అధికారులకు చెప్పి నిధులు కేటాయిస్తా అన్నారు. తన వారిలో ఇప్పటివరకు కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే సబితా రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఏప్రిల్ 18న.. ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి



**వలిగొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల హక్కులకై గత 7సంవత్సరాలుగా ఎన్నో సార్లు ప్రభుత్వానికి తెలిపే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కావున జూన్ 2 వరకు ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు,250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల రూపాయల పించన్ , ఇవ్వాలని ఏప్రిల్ 21 ఉద్యమకారుల ప్లీనరీ నిర్వహిస్తున్నారు. కావున ఉద్యమకారులు తమ వద్ద ఉన్న ఉద్యమ చరిత్రకు సంబంధించిన ప్రతులను జిరాక్స్ తీసుకొని ఈనెల 18న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సంకష్టహర చతుర్థి గణపతి హోమం




**బాలాపూర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** చారిత్రాత్మకమైన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలో కొలువై యున్న శ్రీ మహాగణపతి ఆలయంలో ఆలయ ఈవో ఎన్ లావణ్య ఆధ్వర్యంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా అలంకరణ చేసి ప్రత్యేక అభిషేకము, ఘనంగా పూజలు, హోమం నిర్వహించారు. ఈ సంకష్టహర చతుర్థి విశేషంగా బుధవారం కలిసి రావడం, అందులోనూ తెలుగు నూతన సంవత్సరమైన విశ్వావసు నామ సంవత్సరంలో మొట్టమొదటి సంకష్టహర చతుర్థి కావడంతో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, మాజీ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోరుకొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సీతానగరం మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో శ్రీ బొల్లి మున్నియ్య మెమోరియల్ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్, 45 లక్షలతో నిర్మించిన సత్య బోల్లిస్ సైన్స్ ల్యాబ్, ఫాకల్టీ సెంటర్ లను ప్రారంభించిన రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తో కలిసి పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి. అలాగే 6.50 లక్షలతో నూతనంగా నిర్మించనున్న డైనింగ్ హాల్ కు శంకుస్థాపన చేసిన రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ. అనంతరం పాఠశాలలో డొక్కా సీతమ్మ మద్యాహ్నం భోజనం పథకం ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



**బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ దాసోజు శ్రావణ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, సంతోష్ రెడ్డి తదితరులు.**

*-అంబర్ పేట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):*

## ఫీల్డ్ అసిస్టెంట్ల వేతన బకాయిలు చెల్లించండి

### ఎంపీడీవోకు వినతి పత్రం

### అందజేసిన ఐఎన్ టియుసి నేతలు



**వలిగొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐ ఎన్ టి యూ సి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో కి మూడు నెలల పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశపాక వెంకటేష్ మండల అధ్యక్షుడు కల్యూర్ కిష్టయ్య, పద్మ, గణేష్, పరశురాం, కుమారస్వామి, లింగయ్య పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



**అనంతగిరి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని చన్నుపల్లి పాలారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఐ కె పి సెంటర్ ను అకాల వర్షాలు వల్ల ఇబ్బంది పడుతున్న రైతుల కోసం కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొడిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతు పండించిన పంట ఈ అకాల వర్షాల వల్ల ఇబ్బందులను గమనించి కొనుగోలు కేంద్రాన్ని పొడిగించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్ష పాతి ప్రభుత్వం అని, రైతు గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేగ కొండయ్య, ఏ పి యమ్ లక్ష్మి, వ్యవసాయ అధికారి అన్వేష్, గ్రామ కార్యదర్శి, పాలారం గ్రామ శాఖ మట్టపల్లి రామకోటయ్య, కృష్ణారెడ్డి, మట్టపల్లి నరేష్ రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి


### పాకాల ఎంపీడీఓ అరుణ



**చంద్రగిరి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ కు దరఖాస్తు చేసుకోవాలని పాకాల ఎంపీడీఓ అరుణ మీడియా సమావేశంలో బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అరుణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ సంబంధించి సబ్సిడీ రుణాలు పొందుటకు సైట్ ఓపెన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో 21 సంవత్సరం నుండి 50 సంవత్సరాలు వయసు కలిగిన ఎస్సీ కులానికి చెందిన, రేషన్ కార్డ్ కలిగిన వారు అర్హులు అని తెలియజేశారు. పాకాల మండలంలో ఎస్సీ కులాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని, దరఖాస్తు చేసుకోవాలనుకున్న వారు సంబంధించిన సచివాలయంకు వెళ్లి ఉచితంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మే నెల 10వ తేదీ అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఎస్సి కులానికి చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈనెల 18న జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముధోల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** జొన్న పంట ఎక్కువ గా సాగవు తున్న తరుణంలో రైతులకు మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హైదరాబాదులో కలిశారు. అదేవిధంగా కొనుగోలు పరిమితిని పెంచాలని కోరారు. ఎమ్మెల్యే కలిసిన వెంటనే తక్షణమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మంత్రి ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఎకరానికి కొనుగోలు పరిమితిని పెంచాలని కోరగా ఎకరానికి 14 క్వింటాళ్లను కొనుగోలు చేయనున్నారు. రైతుల సౌలభ్యం కోసం మరింత పెంచాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గానికి సంబంధించిన పలుఅంశాలపై మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కు, ముఖ్యమంత్రికి, జిల్లా ఇంచార్జ్ మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# వృద్ధుల సంక్షేమంపై దృష్టి సారించాలి

### జిల్లా కలసారించాలి ప్రశాంతి



**కోరుకొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పని చేసే ప్రదేశంలో చక్కటి వాతావరణం కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం దివాన్ చెరువు – 2 సచివాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకి మెరుగైన పరిపాలన అందించే బాధ్యత ఉద్యోగస్తులుగా మనపై ఉందని, అందు కోసం జవాబు దారీతనం కలిగిన విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందచేయ్యడంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వే ప్రక్రియ చేపట్టంలో సచివాలయ సిబ్బంది చురుకైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పిల్లల ఆధార్ నమోదు లో 115 మంది పిల్లలను నమోదు 100 శాతం, మరణించిన వారికి చెందిన 31 మంది వివరాలు 100 శాతం, ఎన్ పి సి ఐ ( ఆధార్ బేస్డ్ చెల్లింపు) కి చెందిన 932 గృహాలకు సంబంధించి 2116 మంది వివరాలకు గాను 2113 మంది డేటా ఎంట్రీ చెయ్యడం అభినందనీయం అన్నారు. సీనియర్ సిటిజన్స్ కు సంబంధించిన పథకాలు అమలు చేయడంలో భాగంగా 60 ఏళ్లు నిండిన సీనియర్ సిటిజన్స్ సర్వే సమాంతరంగా చేపట్టాల్సి ఉందన్నారు. సచివాలయం పరిధిలో శానిటేషన్ నిర్వహణ విషయంలో హేతుబద్ధీకరణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించే క్రమంలో మన మిత్రా యాప్ 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని రావడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సచివాలయం పరిధిలో ఉన్న 1216 మంది కుటుంబాలకు చెందిన వారి ఫోన్ లలో ఈ నెంబర్ ఫీడ్ చెయ్యాల్సి ఉందన్నారు. ఏప్రియల్ 15 నుంచి తొలిదశలో 161 పౌర సేవలు మన మిత్రా యాప్ ద్వారా అందచేయానున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. ఇప్పటి వరకు గత రెండు రోజుల్లో 43 మంది తో యాప్ డౌన్లోడ్ చేసినట్లు, మిగిలిన వారికి కూడా ఈ యాప్ గురించి వివరించడం, యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానంలో చురుగ్గా వ్యవహరించాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అభివృద్ధి అధికారి పి.వీణాదేవి, తహసిల్దార్ జీఎల్ఎస్ దేవి, ఎంపీడీవో జేఏ ఝాన్సీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలపై సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** త్రాగునీటి సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులంతా కలిసి సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు బండ్లగూడ జాగీర్, శంషాబాద్, మణికొండ, నార్సింగి, తుక్కుగుడ,జల్ పల్లి,ఆదిబాట్ల, బడంగ్ పెట్, మీర్పేట్,పెద్ద అంబర్ పెట్,తుర్కయంజాల్,మున్సిపాలిటీల కమీషనర్లు, జలమండలి, సివరేజస్, అధికారులతో బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో త్రాగునీటి సమస్యలపై సమన్వయ సమావేశం జగిరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని ప్రసంగించారు. ఎండా కాలంలో త్రాగునీటి సమస్యలను అధిగ మించడానికి వార్డుల వారీగా కార్యాచరణ రూపొందించి, అవసరమైన ప్రాంతాలలో అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశాలిచ్చారు. నిధుల విషయంలో కానీ ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తనకు తెలియపరచాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడిని అధిగ మించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి సూచించారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి



**బెల్లంకొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.రవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా మొదట చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ను సందర్శించారు. ఈ సెక్షన్ నందు టీకాలు వేయించుటకు వచ్చిన తల్లిదండ్రులను పలకరించి వారి పిల్లలకి పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు వేయించిన టీకాలు తేదీలను (ఎంసిపి సిఏఆర్డి) ను పరిశీలించి తల్లులకి తగు సూచనలు చేశారు. క్రమం తప్పకుండా మీ పిల్లలకి సరైన సమయములో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. తదుపరి ఆరోగ్య కేంద్రం సందర్శించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యసాధన వాటి ప్రగతి స్ఫూర్తి అధికారి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని తెలిపారు. వారు ఆన్లైన్ సర్వే ను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తపరిచారు. తదుపరి స్టాఫ్ నర్సులను ఉద్దేశించి, ఎందుకు డెలివరీ లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు ప్రోత్సహించుటకు లేదు, డెలివరీ ప్రగతి చాలా తక్కువగా ఉన్నది 24 / 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయి ఉండి కూడా ఎందుకు డెలివరీలను చేయలెకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ నజీర్,సిహెచ్ఓ మణికుమారి హెల్త్ సూపర్వైజర్ భాష వైద్య సిబ్బంది జిల్లా వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో డాక్యుమెంట్ రైటర్ల ఆందోళన

### స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్



**మేడ్చల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలంటూమేడ్చల్ లో డాక్యుమెంట్ రైటర్స్ ఆందోళన చేస్తున్నారు. మేడ్చల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో దస్తావేజుల తయారీ ని పక్కన పెట్టి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్స్ మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సమీక్షించుకోకుండానే ఆదర బాదరగా స్లాట్ బుక్కింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చిందని ఆరోపించారు. దీనివల్ల డాక్యుమెంట్ రైటర్లకే కాక ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. నూతన విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సమస్యలు తలెత్తుతున్నాయని, పలు రకాల ప్లాట్లకు సంబంధించి ఆన్లైన్లో ఆప్షన్స్ లేవని ఘాటుగా విమర్శించారు. స్లాట్ బుకింగ్ విధానం వల్ల నష్టాలే తప్ప లాభాలు లేవని, కొన్ని ప్లాట్లు రిజిస్ట్రేషన్ కు నోచుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం కొత్త విధానంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరపాలంటే ఎదురయ్యే అన్ని ఇబ్బందులను పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే పాత చెక్ స్లిప్పు విధానాన్ని కొనసాగించాలని, ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ పాల్గొన్నారు.

# నేడు మద్దూరులో భూ భారతి సదస్సు



### హాజరు కానున్న మంత్రి పొంగులేటి

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మద్దూర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** భూ భారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలోని ఖాజీపూర్ లో గురువారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరవుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. అందులో భాగంగా ఖాజీపూర్ లో బుధవారం మంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. గ్రామంలోని రెండు స్థలాలను చూసిన కలెక్టర్ మండల పరిషత్ పాఠశాల ఎదురుగా ఉన్న స్థలంలో భూభారతి రెవెన్యూ సదస్సుకు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా గురువారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి సదస్సును మండలంలోని ఖాజీపూర్ లో ప్రారంభించనున్నారు. అందుకోసం ఖాజీపూర్ లో ఏర్పాట్లను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రిచే ప్రారంభించే భూ భారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డిఓ రామచందర్ నాయక్, మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడ్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణాలు హైందవ సాంప్ర దాయాలకు నిలయాలు

### విగ్రహ ప్రతిష్టకు మూడు లక్షల 50 వేల సాయం అందజేసిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఆలయ నిర్మాణాలు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు, మన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా చెప్పుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అక్కడే జరుగుతున్న హోమాలను సందర్శించిన ఎమ్మెల్యేకు పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల మధ్యన సఖ్యత ఏర్పడుతుందని సమిష్టిగా నిర్వహించుకునే ఈ కార్యక్రమాల వలన పండగ వాతావరణం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మూడు లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు శాలువాతో సన్మానం చేశారు.

## నటుడు సప్తగిరి ప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**పలమనేరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ ను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పరామర్శించారు. సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మ ఇటీవల మృతి చెందారు. తిరుపతిలోని సి ఎస్ కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగిన సంస్మరణ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సప్తగిరి ప్రసాద్ తో పాటు వారి కుటుంబీకులను వారిరువురు పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పై దృష్టి సారించండి

### కమిటీల ఏర్పాటులో జాప్యం వద్దు: ఎమ్మెల్యే





**పలమనేరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలపై నాయకులు దృష్టి సారించాలని పలమనేరు శాసన సభ్యుల అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ యూనిట్ క్లస్టర్ మరియు బూత్ ఇంచార్జిలు, ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయా అనే విషయంపై నాయకులకు పూర్తి అవగాహన అవసరమన్నారు. ముఖ్యంగా రేషన్ పంపిణీలో ప్రజలు సమస్య ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అదేవిధంగా తాగునీరు ఇబ్బందులు ఎక్కడైనా ఉన్నట్లయితే నాయకులు గుర్తించి వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇక అదే విధంగా నిజమైన లబ్ధిదారులకు పథకాలు సక్రమంగా అందేలా చూడాలన్నరు. ప్రధానంగా పార్టీకి సంబంధించిన కుటుంబ సాధికారిక సారథి, గ్రామ స్థాయి మొదలు పార్లమెంటు, అనుబంధ కమిటీల నియామకం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్, నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్,ఆనంద్, కుట్టిలతో పాటు సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పాకాల ఏఎంసీ చైర్మన్ గా సుధాకరయ్య



**చంద్రగిరి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఏఎంసి చైర్మన్ గా కె.సుధాకరయ్య బుధవారం నియామకమయ్యారు. ఏఎంసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు,పదవి రావడానికి కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి,మంత్రి లోకేష్ బాబు,చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి, పాకాల మండల ఎన్డీఏ కూటమి నాయకులకు, దళిత సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సుధాకరయ్య తెలియజేశారు.



తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏవి సుబ్బరాజును కలిసిన డీవీఎంసీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. బుధవారం ఆయన స్వగృహంలో కలిసి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా కృషి చేస్తున్నందుకు ఏఎస్పీని అనంతరావు అభినందించారు.

–కోరుకొండ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):

# సదర్శాపురంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ




**మోత్కూరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సదర్శాపురం గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలని భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమానపరుస్తూ పరిపాలన చేస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని,భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని రాజ్యాంగంలోని ఆర్టికల్స్ వివరిస్తూ గ్రామంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్,యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సదర్శపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెర్ల భాస్కర్, సోషల్ మీడియ ఇంచార్జులు బందెల రవి,పాలోజు శేఖర చారి, తీగల చంద్రయ్య, పర్రెపాటి పరిమేష్ తదితరులు పాల్గొన్నారు.



కోరుకొండ సృజన మోడల్ కాలేజీ విద్యార్థులకు ఇటీవల విడుదల అయిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలతో అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా కాలేజీ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ఎమ్మెల్యే బలరామకృష్ణని కలవడం జరిగింది. పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని పుట్టిన ఊరికి, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే బల రామకృష్ణ.

–కోరుకొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):

# బొబ్బిలంకలో గణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

### హాజరైన వైసీపీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయ లక్ష్మి



**కోరుకొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలో గణపతి ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయ లక్ష్మి పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ ఆలయం నందు గణపతి నవరాత్రి మహెూత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించడమే గాక ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది విశేష ఆలయం నందు విశేష పూజలు నిర్వహిస్తూ భారీ అన్న సమారాధన కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొనడం జరుగుతుందన్నారు.

# ఆలయ నిర్మాణాలకు భూమి కేటాయించాలి



**పాడేరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పాడేరు అరకు పరిసరాల ప్రాంతంలో భక్తుల సేవార్థం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 15 ఎకరాల భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. అలాగే క్రీడాకారుల నైపుణ్య శిక్షణ కోసం పాడేరులో క్రికెట్ స్టేడియం కు 10 ఎకరాల భూమి కేటాయించాలని బుధవారం జిసిసి చైర్మన్ కలెక్టర్ ను కలిసి తెలిపారు. క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ఏ సి ఏ వాళ్లతో మంత్రి నారా లోకేష్ తోను ఆలయాల నిర్మాణానికి టీటీడీ ఈవో తోను ఇప్పటికే మాట్లాడి ఉన్నామని కలెక్టర్ కి తెలిపారు.

# ఈనెల 30 వరకు భూ భారతిపై అవగాహనా సదస్సులు






### కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను ఈ నెల 30 వ తేది వరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో భూ భారతి చట్టం పై అదనపు కలెక్టర్ మాధురి (రెవెన్యూ) ఆర్డీవోలు, తాహసిల్దార్లతో అవగాహన సదస్సుచేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో నోటీసు విధానాపర మైన అమలును పక్కగా జరుగలన్నారు. కొనుగోలు, అమ్మకం దారునికి, మ్యుటేషన్ సందర్భంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలన్నారు.నోటీసు అమలు చేశాక అభ్యంతరాలు ఉంటే పలువురి వాదనలు విని పోర్టల్ లో అప్లోడ్ చేయలన్నారు. భూ భారతిలో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉ%శీ%దన్నారు. భూ భారతిలో కీలక అంశాలనన్ని కుల%శీ%కశా%శీ%గా పరిశీలించాలని తెలిపారు.ఈ చట్టంపై ఈ నెల 30 వరకు మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు., రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలనిసూచించారు. చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్, డిఆర్ఓ పద్మజారాణి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో తెలుగు నాటక రంగ దినోత్సవం




**ఉప్పల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవం జరిగింది. సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, నవయుగ వైతాళికుడు, గద్య తిక్కన, ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటామని సభాధ్యక్షులు వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ తెలిపారు. విద్యాత్మక విషయ సమన్వయ కర్త కె.గీత సర్వోత్తమ కళ అయిన నాటకం మొదలైన సాంస్కృతిక రంగాలలో విద్యార్థులు రాణించాలని కోరారు. తెలుగు విభాగాధిపతి జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ ఆధునికాంధ్ర సమాజ పితామహుడుగా, హేతువాదిగా, మొట్టమొదటి వితంతు వివాహం జరిపించిన వ్యక్తిగా, మొట్టమొదటి సహవిద్యా పాఠశాల స్థాపకుడుగా, తెలుగులో మొదటి స్వీయచరిత్రకారులుగా, తెలుగులో తొలి నవలాకారుడిగా, తెలుగులో తొలి ప్రహసనకర్తగా, తెలుగుకవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తిగా, విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రచయితగా యుగకర్తగా కందుకూరి వీరేశలింగం పంతులు కీర్తి పొందిన మహనీయుడు అన్నారు. తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘ భవనం కోసం స్థలం కేటాయించండి



### వినతి పత్రం అందజేసిన ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

**ఉప్పల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిని బుధవారం రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ప్రతినిధులు కలసి ముదిరాజ్ సంఘం భవనం, పెద్దమ్మ తల్లి దేవాలయానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి, పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని తమంత ఐక్యంగా నిలిచి నిర్మించుకుంటామని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ముదిరాజ్ సంఘానికి భవనం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని వారు తెలిపారు. పరమేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ప్రభుత్వం తరపున స్థలం కేటాయించేలా అవసరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇవ్వడం పట్ల ముదిరాజ్ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కల్మకాళ్ల లింగం ముదిరాజ్, గాజుల సురేష్ ముదిరాజ్, అడ్వైజర్ పిసరి శంకర్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ ప్యాట మురళీకృష్ణ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ కటికల చంద్రకాంత్ ముదిరాజ్, సెక్రెటరీ గాజుల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, మీడియా సెల్ కొరిమి దినేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించండి






### దమ్మాయిగూడ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్

**దమ్మాయిగూడ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో దమ్మైగూడ మున్సిపాలిటీ అధికారులు కుటుంబ పోషణ చేయలేక ఇబ్బందుల్లో పారిశుధ్య కార్మికులు పట్టించుకోని ప్రభుత్వం. వివరాల్లోకి వెళితే గత మూడు నెలల నుండి పరిశుద్ధ కార్మికులు వేతనాలు లేక ఇబ్బందులు పడుతుంటే అధికారులు చీమకుట్టినట్టు కూడా వ్యవహరించడం లేదని అధికారులపై పారిశుద్ధ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల జీతాలు వస్తేనే గడవలేని పరిస్థితుల్లో ఉన్న జీవితంలో మూడు నెలల నుండి జీతాలు లేక పారిశుద్ధ కార్మికులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులు మాపై ఎలాంటి కరుణ కటాక్షం లేకుండా పనులు చేయించుకుంటూ జీతాలు చెల్లించడంలో అలసత్వం వాయిస్తున్నారని పరిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మార్చి నెల మా పిల్లలు చదువుకునే పిల్లలకు ఫీజులు చెల్లించవలసిన పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు పనులు చేయించుకుంటూ మాకు ఇవ్వవలసిన జీతాలు ఇవ్వకుండా అలసత్వం వహిస్తూ మా పిల్లలను మమ్మలను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతుంటే స్కూలు యజమానాలు, కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితే గాని హాల్ టికెట్ ఇచ్చే పరిస్థితిలో ఉన్నామని పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచన చేసి మాకు గత మూడు నెలల నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి మా జీవితాల్లోకి వెలుగు తెచ్చేలా ప్రభుత్వ పెద్దలు అధికారులు చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షపాతి అని చెప్పుకుంటూ పాలన చేస్తుంటే, నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న మా పై చిత్తశుద్ధి లేదా అని పారిశుద్ధ కార్మికులు ప్రభుత్వం కోరారు.



ప్రజల కోసం పని చేసే జర్నలిస్టులకు ఎప్పుడూ ప్రజాదరణ ఉంటుందని డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలోని పుర ప్రముఖులు పేర్కొన్నారు.మారెడ్డి నాగేందర్ రెడ్డికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందిన సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో పుర ప్రముఖుల ఆధ్వర్యంలో బుధవారం జైన్ భవన్ లో పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు కోటిలింగం, అప్పారావు, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, సుమేర్ చంద్ జైన్, పుల్లారావు, తారాచంద్, ఖాదర్ బాబా, ఉపేందర్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, ఉన్నం సత్యం, రాము, లచ్చయ్య, మహేష్, సంజీవ,మోతీలాల్,ఉపేందర్ రెడ్డి, సాయి, నానియాదవ్, భాస్కర్, వీరూ, రామా, సత్యనారాయణ, ప్రవీణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

–డోర్నకల్, ఫిబ్రవరి 16 (నిఘా న్యూస్):

# రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉప్పల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ-2025 క్యాలెండర్‌ను రాచకొండ పోలీస్ కమిషనర్, ఆర్ పి సి సి ఎస్ అధ్యక్షుడు సుధీర్ బాబు బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కోపరేటివ్ సొసైటీ కి సంబంధించిన ఆర్థిక సంవత్సరం 2024-25 ఆడిట్‌ను త్వరితగతిన ప్రారంభించి, సభ్యులకు త్రిఫ్ట్ పైన వడ్డీ, షేర్‌లపై డివిడెండ్ త్వరలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ (అడిషనల్ డిసిపి, అడ్మిన్) ట్రెజరర్ బాలరాజ్, డైరెక్టర్లు సంగి వలరాజు, రవీందర్ రెడ్డి, సువర్ణ, లక్ష్మీ ప్రసన్న, సొసైటీ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వండి

### బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను కలిసిన పవన్ కుమార్



**హబ్సిగూడ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రాజీవ్ యువ వికాసంలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కరిపే పవన్ కుమార్ వంజరి మంగళవారం బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని కలిశారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ యువ వికాసం కార్యక్రమంలో బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ వంజరి మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అయితే ఈ పథకంలో బీసీలకు కేటాయింపులు పెంచితే మరింత మంది నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమం కోసం ఇలాంటి పథకాలు తీసుకురావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని పవన్ కుమార్ పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేసిన మాజీ కౌన్సిలర్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధిని ఎంతగానో ఉపయోగ పడుతుందని మణికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి అన్నారు. మున్సిపల్ శివాజీనగర్ కాలనీకి చెందిన కె.నాగజ్యోతి, గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం హాస్పిటల్లో చేరింది. చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా బాధితురాలికి వైద్య ఖర్చులు నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుండి రూ.60 వేల రూపాయలు మంజూరు కావడంతో బుధవారం మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి బాధితురాలికి చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ యాలాల నరేష్,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కుమార్, లక్ష్మిశ్రీ,నాయకులు శ్రవణ్ కుమార్, విజయ రెడ్డి, శివగంగ,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రెండు కోట్ల విలువ గల సొత్తు స్వాధీనం
- 778 కిలోల అల్యూమినియం చోరీ
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యలయంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశం తగిన వివరాలను వెల్లడించారు. జిల్లాలో గత కొన్ని రోజులుగా కొత్తగా నిర్మించబడుతున్న వెంచర్లలో అల్యూమినియం ఎలక్ట్రిక్ వైర్ దొంగతనానికి పాల్పడుతున్నముఠా పై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారని పేర్కొన్నారు.సదాశివపేట, సిసియస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో 11-కేసులు గుర్తించా రన్నారు. నీ%శీ%దితుల నుంచి సుమారు 2 కోట్ల రెండు లక్షల విలువగల 778 కిలోల అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు.నేరానికి ఉపయోగించిన ట్రాలీ ఆటో సీజ్, పోలీసుల సిజ్ చేశారన్నారు. పోలీసులు



అదుపులో ఉన్నా 9-మంది నేరస్తుల 9-సెల్ ఫోన్లు స్వాధీననం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సదాశివపేట మండలంలోని నందికంది ఆత్మకూర్ గ్రామ శివారులో గల వెంచర్ల నుండి అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ దొంగతనం చేయబడిందని ఫిర్యాదులందయన్నారు. సదాశివపేట పోలీస్ స్టేషన్ నందు ఈ వ్యవహారం పై పలు కేసులో నమోదయ్యాయి. మద్దిపాడు చౌరస్తాలో నేరస్థులను పట్టుకొని, దొంగతనానికి గురైన సుమారు రూ. 2.2 లక్షల విలువ గల 778 కిలోల అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ ను, నేరానికి వినియోగించిన ట్రాలీ ఆటో, వైర్ కట్ చేయడానికి ఉపయోగించిన కట్టర్స్ లను నేరస్తుల నుండి స్వాధీన పరుచుకొన్నామన్నారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సంగారెడ్డి డియస్పీ సత్తయ్య గౌడ్, సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వి.శివకుమార్ ఇన్స్పెక్టర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి.రాము నాయుడు, కె.శ్రీకాంత్ ఎస్ఐ, సిసిఎస్ సంగారెడ్డి, యం. నగేష్ ఇన్వెస్టిగేషన్ అధికారి, ఎస్ఐ సదాశివపేట, భారత్ కుమార్ రెడ్డి, ఎస్ఐ కొండాపూర్, రామకృష్ణ, కానిస్టేబుల్ గణపతి రావు, వెంకటేశం, అమానుల్లా, మల్లేష్ పిసి, శివకుమార్ హెచ్ జి, సిద్దార్థ్ పిసి, భాస్కర్, బి.రమేష్, వీరేశం మరియు సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రెక్య, కానిస్టేబుళ్లు మతిన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ద్విచక్ర వాహనాలను దొంగిలించిన వ్యక్తి అరెస్టు



**వరంగల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసివున్న దిచక్ర వాహనాలే లక్ష్యంగా చౌరీలకు పాల్పడుతున్న నిందితుడుని హసన్పర్తి పోలీసులు అరెస్టు చేసారు నిందితుడి నుండి సుమారు 10లక్షల విలువ గల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకొని చోరీకి గురైన వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమ్ ఏసిపి తిరుమల్ హసన్పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు ఎస్ ఐలు దేవేందర్ రవి సిద్దయ్యలు ఏఏఓ సల్మాన్ పాషా హెడ్ కానిస్టేబుల్ వివేకనంద, కానిస్టేబుళ్ళు క్రాంతికుమార్ తిరుపతయ్య భరత్కుమార్ దేవేందర్ మహేందర్ రమేష్ పూర్ణచారీ రాజ్కుమార్ సొమన్న ధనుంజయ నాగరాజు నవీన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ అభినందించారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ భూక్య రాజేష్



**డోర్నకల్, ఫిబ్రవరి 16 (నిఘా న్యూస్):** ఒక్క సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం అని ఆక్సిఐ భూక్య రాజేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రం లోని బిషప్ కాంపౌండ్ పరిసర ప్రాంతాలు మొత్తం నిఘా నీడలో బిషప్ ఆర్థిక సహాయంతో 10 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రాజేష్,బిషప్ పద్మారావు, ఎస్సైలు వంశీ,ఉమ, నాగేశ్వర్రావు కానిస్టేబుల్ సైదులు, మంగీలాల్ వీరన్న పాల్గొన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలు సహకరించాలని ఇన్స్పెక్టర్ రాజేష్ కోరారు.

## అయ్యప్ప ఆలయ పునః నిర్మాణానికి కార్పొరేటర్ విరాళం



**రామంతాపూర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రామంతాపూర్ గోఖలే నగర్ లో పునః నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి లక్షా 116 రూపాయల విరాళం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి 1,00,116 ఇవ్వడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆలయ పునర్నిర్మానానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వరరావు, దయాకర్ రెడ్డి, ఎదుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బోసాని పవన్, శ్యామ్, బంటీ గౌడ్, ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రైతుల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం లకడారం, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామం పిఎసిఎస్ ల పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రుద్రారం పిఏసిఎస్ అధ్యక్షులు పాండు, ముత్తంగి పిఏసిఎస్ అధ్యక్షులు బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మేరాజ్ ఖాన్, అశోక్, కిట్టు, రామకృష్ణ, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అత్యధిక సభ్యత నమోదు చేసిన కోమలత

### ఘనంగా సన్మానించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

**మేడ్చల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ఎస్సీ విభాగంలో అత్యధికంగా మహిళలచే సభ్యత్వం నమోదు చేయించి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని మేడ్చల్ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలాంబ తాటికాయల కోమలతను ఢిల్లీకి పిలిపించుకొని ఆమె ప్రశంసా పత్రాన్ని అందేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోని మొదటి స్థానం రావడానికి సహకరించిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత సుధీర్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నేత నక్క ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ దేశద్రోహపు చర్యలను ఖండించాలి

- జై భీమ్ పేరును ఉచ్చరించి అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు
- బిజెపి రజక సంఘం కన్వీనర్ రాజేశ్వరి



**మెట్టుగూడ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అవమానించారని ఆయనను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న పాదయాత్రలు వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్లుందని అంబెద్కర్ ను అవమానించి ప్రజాస్వామ్యన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ చేసిన దేశద్రోహపు చర్యలను ప్రజలకు తెలియజేస్తామని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి పేర్కొన్నారు. మెట్టుగూడలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులు లేని కాశ్మీర్ ను తయారు చేసిందని ఈశాన్య భారతదేశంలో ఎనిమిది రాష్ట్రాల్లో హిందువులను మైనార్టీలుగా చేసి నిత్యం ఆశాంతికి దారి తీసిందన్నారు. 370 ఆర్టికల్, 35(ఏ) లాంటి అంశాలను రాజ్యాంగంలో పొందుపరచలేదని అంబెద్కర్ ని కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించి 1952లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అంబెద్కర్ పై నెహ్రు ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి దుష్ప్రచారం చేసి ఓడించిన కాంగ్రెస్ పార్టీకి జై భీమ్ అని ఉచ్చరించే నైతిక హక్కు లేదన్నారు. అంబెద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి సెక్యులర్ అనే పదాన్ని చేర్చి అంబెద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ బీజేపీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీని విమర్శించడం మానుకొని కాంగ్రెస్ చేసిన తప్పులకు దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి అంబెద్కర్ పట్ల గౌరవం ఉంటే 1993 లో భారతరత్న ప్రకటించి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీజేపీకి అంబెద్కర్ పట్ల రాజ్యాంగం పట్ల గౌరవం ఉంది కాబట్టే పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబెద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించి భారతరత్న ప్రధానం చేసి రాజ్యాంగ విలువలకు లోబడి నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొంది మూడవసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు.



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత డా.దాసోజు శ్రవణ్ కుమార్ బుధవారం శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాంపల్లి లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు కిరణ్ నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

*-హైదరాబాద్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):*

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**మద్దూర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమైనప్పటి నుంచి ఇంత వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారని నిర్వాహకులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ కొలిచే యంత్రంతో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని ఆమె ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యంను టాగ్ చేసిన మిల్లుకు రవాణా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు తూర్పార పట్టి, ఆర పోసి,తాలు,మట్టి లేని నాణ్యత ప్రమణాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న%శీ%దున రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రం చేయుటకు ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పల్లె గడ్డ



గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి అక్కడి నిర్వాహకులకు వరి కొనుగోలుకు సంబంధించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, తహసిల్దార్, రెవెన్యూ, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 15 లక్షల పరిహారం

### ఏడాది క్రితం మరణించిన ఎంఎస్ఎన్ కంపెనీ కార్మికుడు



**పఠాన్ చెరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఎంఎస్ ఎన్ పరిశ్రమలో పనిచేస్తూ ఏడాది క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందిన శంకర్ రెడ్డి (32) కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం తో చర్చించి బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి నష్టపరిహారం అందించారు. తమ కుటుంబ యజమాని మరణించడంతో నష్టపరిహారం కోసం పరిశ్రమ యాజమాన్యాన్ని సంప్రదించగా సరిగా స్పందించక పోవడంతో ఆరు నెలల క్రితం ఆనంద్ కృష్ణారెడ్డిని ఆశ్రయించారు. దీంతో ఆయన పరిశ్రమ యాజమాన్యాన్ని ఒప్పించి నష్టపరిహారం కోసం ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు యాజమాన్యం వద్ద నుండి 15 లక్షల రూపాయలు మృతుని భార్య సోనియాకు పరిశ్రమ యాజమాన్యం తో పాటు ఆనంద్ కృష్ణారెడ్డి అందజేశారు. ఆ మొత్తాన్ని 6నెలల పాపకు యాభై శాతం, మృతిని తల్లి వెంకటమ్మకు ఇరవై ఐదు శాతం,మృతుని భార్య కు ఇరవై ఐదు శాతం చొప్పున తీసుకునే విధంగా ఒప్పందంతో పరిహారం అందించారు. తమ కుటుంబ యజమాని మృతి చెందిన సంవత్సర కాలం తర్వాత యాజమాన్యంతో చర్చించి తమ కుటుంబానికి న్యాయం చేసిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసులను అభినందించిన నారాయణ్ రావు పటేల్

**లోకేశ్వరం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ యావత్ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. తానూర్ మండలంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' ప్రకారం,కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచింది. టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించిన ఈ నివేదికలో తెలంగాణకు గొప్ప గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసుల కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని నారాయణ్ రావు పటేల్ అన్నారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి,



న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముథోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, జాదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నిధులు లేక గ్రామాల్లో సమస్యల తిష్ట



## ప్రజలకు అందని సంక్షేమ ఫలాలు

**కారేపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** గ్రామాలలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరి ద్రాక్ష గానే ఉన్నాయని సూపియం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామారావు కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ బాబు, యనమనగండ్ల రవి లు విమర్శించారు. బుధవారం కారేపల్లి మండలం ఎర్రబోడు, చీమలపాడు, పాటిమీదిగుంపు గ్రామాల్లో ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా 70శాతం మందికి అందలేదని, ఇందిరా ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు అమలు ఊసే లేదని సర్వేలో ప్రజలు తెలిపారన్నారు. అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఉపాధి హామీ బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని, గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లేక పనుల కల్పన సరిగా జరగడం లేదన్నారు. ప్రభుత్వం గ్రామాలకు నిధులు ఇవ్వకపోవడం పారిశుధ్య సమస్యలు పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సర్వేలో సీపీఐ(ఎం) నాయకులు కరపటి సీతారాములు, కల్తి రామచంద్రయ్య, కరపటి లక్ష్మయ్య, రాచర్ల రణధీర్, భారతి లక్ష్మి, ధరావత్ వినోద్, కిషన్, మంగీలాల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరలో అంబలి పంపిణీ



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోశ్రీ శ్రీ శ్రీ ముత్యలమ్మ తల్లి జాతర సందర్భంగా పాత బస్టాండ్ కూడలి వద్ద అంబలి ప్రసాదం పంపిణీ చేశారు. కాపునాడు నియోజకవర్గం అధ్యక్షులు, జనసేన నాయకులు గరికపాటి చంద్ర శేఖర్ బాబు సహాయ సహకారముతో పాత బస్టాండ్ కూడలిలో అంబలి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు, కాపునాడు జిల్లా అధ్యక్షులు అరి గల వేణుగోపాల్ నాయుడు జనసేన నాయకులు కాపునాడు నియోజకవర్గం నాయకులైన గరికపాటి చంద్ర శేఖర్ బాబు, కాపునాడు పట్టణ అధ్యక్షులు పగడాల ప్రతాప్, జంబాగొళం లోకేష్ మాస్ శీను రామచంద్ర పాల్గొన్నారు. మాకు అత్యంత ఆప్తులు జనసేన పవన్ కళ్యాణ్ అభిమాని డీలర్ బాబు సోషల్ మీడియా ఇంచార్జి గరికపాటి లిఖిత్ సాయి పాల్గొన్నారు.

కలం నిఘా



## విఘ్నేశ్వర నగర్ లో కార్పొరేటర్ సునీత పర్యటన



**మల్కాజిగిరి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మౌలాలి డివిజన్ పరిధిలోని విఘ్నేశ్వర నగర్ కాలనీలో బుధవారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, మున్సిపల్ ఏఈ మధురిమ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఈ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. గత 25 సంవత్సరాల నుండి ఏ పార్టీలు, ఏ ప్రభుత్వాలు, ఏ ప్రజాప్రతినిధులు చేయలేని పనులను కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తీసుకొని, అధికారుల తో సంప్రదించి పనులను పూర్తి చేసినందుకు కాలనీ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

## బోడుప్పల్ లో వ్యక్తి అదృశ్యం



**మేడిపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** వ్యక్తి అదృష్టమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ నవోదయ కాలనీలో జటావత్ సుగుణకు 17 సంవత్సరాల క్రితం జటావత్ గోపాల్ (39) తో వివాహమై తన ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. తన భర్త 11వ తేదీ నుండి కనిపించడం లేదని సుగుణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అప్పుడప్పుడు మద్యం సేవించి తనతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రెండు మూడు రోజుల తర్వాత ఇంటికి తిరిగి వచ్చేవాడని, ఇదే క్రమంలో 11వ తేదీ రాత్రి సమయంలో గోపాల్ మద్యం సేవించి తనతో గొడవపడి ఇంటికి తిరిగి రాలేదని తెలిపింది. చుట్టుపక్కల వెతికిన, తెలిసిన బంధువులను, స్నేహితులను అడిగినా ఎటువంటి సమాచారం లభించక పోవడంతో మేడిపల్లి పిఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగింది. ఎవరికైనా సమాచారం అందినచో మేడిపల్లి పిఎస్ వారిని సంప్రదించగలరని ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి తెలిపారు.

## మద్యం ధరల పెంపు బకాయిలను చెల్లించాలి

### సీఐఏబీసీ డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్.అయ్యర్

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పెండింగ్ లో ఉంచిన మద్యం ధరల పెంపు బకాయిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.3,100 కోట్ల బకాయిలను చెల్లించాలని భారత మద్యం పరిశ్రమ ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్(సీఐఏబీసీ) డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్.అయ్యర్ మాట్లాడుతూ పలుమార్లు విజ్ఞప్తులు, హామీలు ఇచ్చినప్పటికీ సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. బకాయిలను చెల్లించాలని కోరుతూ పరిశ్రమల సంఘాలు, కంపెనీలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జె.కృష్ణారావు, సీనియర్ ప్రభుత్వ, ఎక్సైజ్ అధికారులకు లేఖలు రాశాయన్నారు. ఆర్సీఏ(రేట్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్)లో పేర్కొన్న 45 రోజుల క్రెడిట్ పీరియడ్ కు మించి 2023 చివరి నుంచి తెలంగాణ ప్రభుత్వం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నుంచి చెల్లింపులు నిరంతరం ఆలస్యం అవుతున్నాయన్నారు.

## తిమ్మనాయుని పేటలో పోలీసుల పల్లెనిద్ర




**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయుని పేట గ్రామంలో అల్లగడ్డ డిఎస్పి ప్రమోద్, కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు కలిసి బుధవారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ తిమ్మనాయుని పేట గ్రామంలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలని గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ప్రతి చిన్న విషయాన్ని గొడవ పడకుండా మంచి జీవితాన్ని కోరుకోవాలని ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ అన్నారు. గ్రామంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల పోలీస్ సిబ్బంది తిమ్మనాయునిపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల

**ఆలేరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని మదనపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ అయిలయ్య, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభను ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జన్మదిన వేడుకలు సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.భారత దేశంలో అంటరానితనాన్ని రద్దు చేసిన మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లండన్ లో ఎల్ఎల్బి పూర్తి చేసి భారతదేశంలో అంటరానితనాన్ని అనూషాన్ని ఆగడాలను చూస్తూ ఊరుకోలేక ఆయన భారత రాజ్యాంగాన్ని కుల విభేదాలను లేకుండా అందరూ అన్నదమ్ముల్లాగా మిగలరని కులాలకు మతాలకు తేడా లేకుండా సమానంగా ఉండాలని భారత రాజ్యాంగాన్ని రాశారు. 1956 జనవరి 26న భారత రాజ్యాంగం మనకు ఏర్పడింది.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల బడుగు బలహీన వర్గాల ఆశా సాధన కోసం పేద ప్రజల కోసం ఎంతో త్యాగం చేసిన మహానుభావుడు అలాంటి వ్యక్తి ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే మనం ఆయనదే గొప్పగా చెప్పుకోవచ్చు అన్నారు. ఇంకా కూడ అక్కడక్కడ కూడా కులమత విభేదాలు నడుస్తున్న ఆ విభేదాలు లేకుండా అందరం కూడా సమానంగా ఉండి భారతదేశాన్ని అభివృద్ధి చేద్దాం రాష్ట్రాన్ని గ్రామాన్ని పురోగతికి అడుగు జాడలేసి అందరి సహకారంతోనే మనము గ్రామాలను ఆదర్శంగా చేయాలని అన్నారు. ప్రతి గ్రామాన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్క యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటించి ఆయన అడుగుజాడల నడవాలని ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పంగ మేఘరాజ్ వారి దంపతులు,టిపిసిసి కార్యదర్శి జనగాం, ఉపేందర్ రెడ్డి మాజీ జడ్పిటిసి నీలం పద్మ ఆదిత్య ఆస్పటల్ జనగాం యజమాని డాక్టర్ మాచర్ల బిక్షపతి కల్ నాయక్ ఆర్మీ, గాదె ఇన్నయ్య ప్రజాసంఘాల నాయకుడు పౌర హక్కుల సంఘం నేత, రిటైర్డ్ టీచర్, కడకంచి కిష్టయ్య, ప్రతిఘటన న్యూ డెమోక్రసీ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జనార్ధన్, మాజీ సర్పంచ్ కోటగిరి పండరి బైరి రఘునందన్ గౌడ్ మందన పల్లి, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ గూడూరు నరసింహులు, నీల యాదగిరి గౌడ్,చీకట్ల వెంకటేష్ నోముల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల సంఘం చైర్మన్, ఐల,వీరస్వామి మదనపల్లి గ్రామ ఉపాధ్యాయులు షరీఫ్ దడిగ సురేష్, జంగా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం చర్మ వ్యాధులతో అప్రమత్తం

### చర్మవ్యాధి వైద్య నిపుణులు డాక్టర్.కే.సుహాసిని



హైదరాబాద్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్): ఎండాకాలం సంక్రమించే చర్మ వ్యాధులలో తామర వ్యాధి ఒకటని చర్మవ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ కే.సుహాసిని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తనతోపాటు, వివిధ వైద్య నిపుణులు అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. తామర వ్యాధి సంక్రమించడానికి కారణాలు తెలిపారు. ఎండాకాలం కొనసాగుతుంది. కావున అధిక వేడిమి వలన గాలి ప్రవేశించని శరీర భాగాలలో ఎండాకాలంలో చెమట అధికంగా విడుదల కావడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలలో మధుమేహ వ్యాధి ఉన్నవారికి, రక్తహీనత ఉన్న వారిలో, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులలో, అధిక బరువు కలిగిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారిలో, వ్యక్తిగత పరిశుభ్రత పాటించని ప్రజలకు తామర చర్మవ్యాధి సంక్రమిస్తుందని కారణాలు తెలిపారు. దీంతోపాటు లక్షణాలు వెల్లడించారు. చర్మం పైన ఎర్రగా, దురదగ, గుండ్రంగా మచ్చ మాదిరిగా ఏర్పడితే తామర వ్యాధి అనుకొని లక్షణాలు కనిపించిన వెంటనే చర్మవ్యాధి వైద్య నిపుణులను సంప్రదించాలని కోరారు. నకిలీ వైద్యులను సంప్రదించి ఇంకా అనారోగ్యం పాలు కావద్దని సూచించారు. నకిలీ వైద్యులు ఇచ్చే స్టెరాయిడ్, క్రీములు, మాత్రలు వాడడం వలన ఉన్న వ్యాధి తగ్గకపోగా వ్యాధి చర్మం పైన విస్తారంగా విస్తరిస్తుందన్నారు. ఇది ఇతరులకు సంక్రమిస్తుందని స్పష్టంగా వివరించారు. స్టెరాయిడ్ మాత్రలు వాడే వారికి వైద్యనిపుణులు ఉన్నతమైన మాత్రలు ఔషధులు అందించిన దాని ప్రభావం రోగులకు చూపదని సూచించారు. కావున నకిలీ వైద్యులను, అర్హత లేని వైద్యులను సంప్రదించకుండా ఉండడం శ్రేయస్కరమని హితవు పలికారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చర్మవ్యాధి వైద్య నిపుణులను సంప్రదిస్తే ప్రాథమిక వైద్యంతోనే తామర చర్మ వ్యాధి నయమవుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం వ్యాధి ముదిరి కుటుంబ సభ్యులందరికీ, సన్నిహితులకు తామర వ్యాధి సోకే ప్రమాదం ఉందని పునరుద్ఘాటించారు. దీంతోపాటు ఇతర చర్మ సమస్యలు ఎక్జిమా, పింపుల్స్, నల్ల మచ్చలు, బొల్లి, సోరియాసిస్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ఫంగల్ వైరల్ ఇన్ఫెక్షన్ సంబంధిత వైరల్, కుష్టు వ్యాధి సంక్రమిస్తుందని సూచించారు. పైన సూచించిన చర్మ అనారోగ్య సమస్యలకు గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ ఆస్పత్రి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. వ్యక్తిగత పరిశు భ్రతలో భాగంగా రోజుకు రెండుసార్లు స్నానం చేయడం ఉత్తమం అన్నారు. తడి బట్టలు ధరించకూడదని సూచించారు. ఒకరి వస్త్రాలు ఇంకొకరు వాడకూడదని పేర్కొన్నారు. కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఇల్లందులో ఆర్డీవో ఆదేశాలు బేఖాతరు

- యథేచ్చగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణం
- అధికారులు తీరు మారట్లేదు

### అంటున్న ఆదివాసి సంఘాలు



**ఇల్లందు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఇల్లందు కరెంట్ ఆఫీస్ సెంటర్లో 23 ఏళ్లగా కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో కోర్టును తప్పుదోవ పట్టిస్తూ ఓ ముఠా అధికారులకు సవాలుగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై జిల్లా ఆర్డీవో దృష్టికి ఆదివాసి సంఘాలు తీసుకెళ్ళగా అట్టి నిర్మాణ పనులు ఆపాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించినా, జిల్లా అధికారి ఆదేశాలను పెడచెవిన పెట్టిన రెవెన్యూ అధికారులు ఆ ముఠా నిర్మాణం చేపట్టేందుకె సహకరిస్తూ ఆ ముఠాకు వెన్ను దున్నుగా నిలుస్తున్నారనే విమర్శలు అనేకం. వివిధ శాఖలో పనిచేసే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇల్లందులో కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలలో ప్రవేట్ స్కూల్ భవనాలు వేలుస్తున్నాయి. స్లమ్ పరిధిలలో ఫామ్ హౌస్ కట్టేస్తున్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి.అసైన్డ్ భూముల్లో వెంచర్లు వెలుస్తున్నాయి. పల్లెల్లో సిసి రోడ్లు మొదలు సైడ్ డ్రైనేజ్ వర్క్ లలో నాణ్యత లోపించిన పనులు. అధికారులను అడిగే పరిస్థితి లేదంటున్న సంఘాలు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు. ఏసీలకే పరిమితమై భక్షకుల తయారై అందిన కాడికి మింగేస్తున్నారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అన్న అధికారులు పూసపెల్లి.రొంపేడు ఫారెస్ట్ రెవెన్యూ భూముల కబ్జాల ఊసేది.ఉరగుట్ట పరిధిలో ఫారెస్ట్ రెవిన్యూ భూములు పై చర్యలు ఎక్కడ. 609 సర్వే నెంబర్లు అక్రమ నిర్మాణాలను ఆపలేరా. గడిచిన కాలంలో ఓ పంచాయతీ అధికారి ఏకంగా సర్పంచ్ సంతకాన్నీ ఫోర్జరీ చేసిన ఉదాంతాలపై నీటికి చర్యలు చేపట్టక పోవడంపై ఆగ్రహించిన ఆదివాసి సంఘాలు. ప్రభుత్వాలు మారాయి అధికారులు మారారు, అవినీతి మారదా అంటూ ప్రశ్నించారు . ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు ముడుపులు ముట్టజెప్పి పనులు జరిపించుకోవడం ఇల్లందులో ఆనవాయితీగా మారింది.అన్ని శాఖలలో అవినీతి తాండవం ఆడుతున్నా పై అధికారులు చర్యలు చేపట్టక పోవడం సామాన్యులకు శాపంగా మారింది. ప్రభుత్వ శాఖల్లో పని చేసే అధికారులలో మార్పు వస్తే అవినీతిని కొంతమేరకైనా ఇల్లందులో నిర్మూలించినట్లే అవుతుందంటూ అభిప్రాయపడుతున్న సంఘాలు. ప్రభుత్వ అధికారులు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల తీరుపై ఎప్పటికప్పుడు పై స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఆదివాసి సంఘాలు కోరారు.



ఊట్కూరు మండల కేంద్రంలోని నిలుగుర్తి గ్రామంలోని వెంకటరమణ టాకీస్ యజమాని భూపాల్ రెడ్డి నిలుగుర్తి గ్రామంలో మృతి చెందారు. బుధవారం నిర్వహించిన అంతిమ యాత్రలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుడు రాజుల వాసిరెడ్డి పాల్గొన్నారు వీరితో తో పాటు శ్రీనివాస్ గుప్తా వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

*-నారాయణపేట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):*

## శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో తాగు నీరు సరఫరా చేయాలి



**అల్వాల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఓల్డ్ అల్వాల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో వెంటనే మంచినీరు సరఫరా చేయాలని ఆ కాలనీ అధ్యక్షులు బి.నాగేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన సైనిక్ పురి జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కాలనీ ముందు బాగాన మెయిన్ రోడ్డు పైన ఉన్న కొన్ని ఇండ్లకు గత 15 రోజుల నుండి మంచినీరు రావడం లేదన్నారు. డ్రైనేజీ నీరు, వాటర్ పైప్ లైన్ లో కలుస్తున్నందున మరమ్మతు పనుల కోసం మంచినీటి సరఫరా నిలిపి వేశారని తెలిపారు. దీంతో నల్లా నీళ్లు రాక కొన్ని ఇండ్ల వారు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కావున వెంటనే అధికారులు స్పందించి మంచినీరు సరఫరా చేయవలెనని కోరారు. గతంలో అల్వాల్ వాటర్ సప్లై మేనేజర్ కృష్ణమాచారి, సహాయ అధికారి శేఖర్ వచ్చి పర్యవేక్షణ చేసి వెళ్లారని నేటికీ నీళ్లు రావడం లేదన్నారు. అధికారులు స్పందించి అతి తొందరలోనే నీటి సరఫరా చేయాలని ఆరన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, సాయిరాం గౌడ్, శివశరణప్ప, నారాయణ, సిద్ధిరాం రెడ్డి, లింగారెడ్డి, సీతారామయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కృష్ణ మిత్ర



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** నగరంలోని పురానాపూల్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.జె.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గంలోని జియాగూడ మాజీ కార్పొరేటర్ కృష్ణ మిత్ర బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజుతో పాటు, తన పుట్టినరోజును పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం.డితోసిఫ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్త ఏ. అమ్మాజీ పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** అల్వాల్ కానాజిగూడలో అత్యంత ప్రసిద్ధి గాంచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. స్వామి వారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకం, కలశ స్థాపన యాగశాల ప్రవేశము, పుణ్యాహవాచనం, అంకురార్పర, అగ్ని ప్రతిష్టాపన వంటి కార్యక్రమాలు చేపట్టారు. దేవాలయంలో లక్ష్మీ గణపతి, కుబేర, నరసింహ, భూ సూక్త హోమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవ హోమాలలో పాల్గొనే భక్తులు కుంకుమా ర్చన చేశారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు.

# విద్యార్థులు ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలి

- కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవంలో

### కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు

**పటాన్ చెరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన కౌటిల్యా విద్యార్థులంతా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అభిలషించారు. ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని బుధవారం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజా విధాన రూపకల్పనలో వారు పోషించే కీలక పాత్రను తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఆయన ప్రస్తావించారు. మీరు వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, సమాజంలో అర్థవంతమైన మార్పును సృష్టించే జ్ఞానం, విలువలు, ఉద్దేశ్యాన్ని మీతో తీసుకెళ్లండని ఆయన ఉద్బోధించారు. సాంప్రదాయ మార్గాలను మించి ఆలోచించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహిస్తూ, 'ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి. విధాన వ్యవస్థాపకతను అన్వేషించండి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి. కొన్నిసార్లు మీరు ఉపరితలంపైకి ఏమి పెరుగుతుందో చూడటానికి నీటిని కదిలించాలి. త్వరగా నేర్చుకోండి, నడవండి, పరుగెత్తండి, ఎగరండి- కానీ ఎల్లప్పుడూ మీ పాదాలను స్థిరంగా ఉంచండని ఉద్బోధించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్టణం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథి రామ్మోహన్ నాయుడును శ్రీభరత్ సత్కరించగా, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ సభకు పరిచయం చేశారు. ఈ ఏడాది 30 మంది విద్యార్థులకు పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు.



ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇచ్చి సత్కరించారు. మాస్టర్స్ ప్రోగ్రామ్ లో అగ్రస్థానంలో నిలిచిన ఒయిషిక్ భట్టాచార్యను గీతం అధ్యక్షుడి పేరిట ఏర్పాటు చేసిన బంగారు పతకంతో సత్కరించారు. చెరుకూరి శ్రీహర్షకు యనమండ్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. రోహిత్ సింగ్ గౌతమ్ ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను గౌరవనీయమైన డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. డిగ్రీ ప్రదానోత్సవాన్ని కేఎస్ పీపీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ నిర్వహించగా, ముఖ్య అతిథి డిగ్రీలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, డిగ్రీ రికార్డులను అధికారికంగా గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజాకు అందజేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కేఎస్ పీపీ విద్యార్థి వైభవి అవస్థికి ప్రతిజ్ఞ ప్రతిని అందజేయగా, ఆమె విద్యార్థులతో బిగ్గరగా ప్రతిజ్ఞ చేయించారు. మాస్టర్స్ పట్టాను అందుకున్న విద్యార్థి షితిజ్ ఝా, 2025 తరగతి సమిష్టి ప్రయాణం, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేశారు. అధ్యాపకులు, యాజమాన్యాల అంకితభావం, మార్గదర్శకాలకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా, కేఎస్ పీపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.వసుధ కట్టు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నేతల గోదాముల్లో అక్రమ రేషన్ బియ్యం

### అవాక్కయిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, రెవిన్యూ, పోలీస్ అధికారులు

**నంద్యాల, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఉమ్మడి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా వైసీపీ నేతల అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగడం పట్ల ఎంపీ శబరి ఆశ్చర్యం వ్యక్తపరిచారు. పాణ్యం మండలం కాటసాని రాంభూపాల్ రెడ్డి గోరుకల్లు తాండలో అక్రమంగా నిల్వ ఉంచిన 500 రేషన్ బియ్యం,అలాగే తమ్మరాజుపల్లె గ్రామంలో కూడా అక్రమంగా నిల్వ ఉంచిన వేయి క్వింటాల్ల రేషన్ బియ్యం అక్రమ గోదాములపై బుధవారం రాత్రి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వయాన అధికారులతో కలిసి మెరుపు దాడి చేశారు. 1,500 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం సిజ్, పాణ్యం ఎం ఆర్ ఓ కు స్వాధీనం చేసిన అక్రమ రేషన్ బియ్యం. ఈ మెరుపు దాడుల్లో సివిల్ సప్లయ్ స్టేట్ డైరెక్టర్ మహేష్ నాయుడు పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, సుగాలి మెట్ట విఆర్వో బిరేంద్ర ల సమక్షంలో గోదాముల తాళాలు తీసిన అధికారులు, అక్రమ బియ్యం నిల్వలు చూసి అవాక్కయిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

## ఎన్ కౌంటర్‌లో ఇద్దరు కమాండర్‌ల మృతి







**చింతూరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్) :** చతిస్గడ్ రాష్ట్రంలోని, కొండాగావ్, నారాయణపూర్ జిల్లా సరిహద్దుకు అనుకోని వున్న కిలాం-భార్గం ప్రాంతం లోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని సమాచారంతో కొండగావ్ డి ఆర్ జి, బస్తర్ ఫైటర్స్ బృందం మంగళవారం బయలు దేరింది. సాయంత్రం హెూరా హెూరీగా ఇరు పక్షాల కాల్పులు జరిగాయి. అనంతరం ఈస్ట్ బస్తర్ డివిజన్ కు చెందిన భయంకరమైన మావోయిస్టు డివిజన్ కమాండర్ హల్దార్, ఏసిఎం రామే లను హత మార్చడంలో భద్రతా దళాలు విజయం సాధించాయి. హతమైన మావోయిస్టుపై రు.8 లక్షల రివార్డు, ఐదు లక్షలు ప్రకటించారు.ఎ కే 47, రైఫిల్, ఇతర ఆయుధాలు, పేలుడు సామాగ్రి, రోజు ఉపయోగించు వస్తువులు, సంఘటన స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీస్ ఉన్నతాదికారులు తెలిపారు.

# అందాల పోటీలను వ్యతిరేకిద్దాం

### అందం అంటే బాహ్య సౌందర్యమా, అంతరౌందర్యమా
### పిఓడబ్ల్యు, పివైఎల్ డిమాండ్

**అశ్వారావుపేట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మే 7 నుండి మే 31 వరకు హైదరాబాద్ లో జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఓడబ్ల్యు పాల్వంచ డివిజన్ కార్యదర్శి టీ దుర్గ,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కొర్సా రామకృష్ణ డిమాండ్ చేశారు. వచ్చేనెల 7 నుండి 30వ తారీకు వరకు జరిగే అందాల పోటీలను రద్దు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం అశ్వారావుపేట నియోజవర్గం ములకలపల్లి మండల కార్యాలయంలో తాసిల్దార్ జి పుల్లారావుకు అందాల పోటీలను రద్దు చేయాలని వినతి పత్రం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు టీ. దుర్గ, కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి అనే డిమాండ్ చేస్తూ అందాల పోటీల పేరుతోటి ఆడపిల్లలను వ్యాపార వస్తువుగా మార్చి కార్పోరేట్ కంపెనీలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించు కుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం సిగ్గు మాలిన చర్య అన్నారు.అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని గొప్పలు చెప్పుకోవడం అవివేకానికి నిదర్శనమని అన్నారు. అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ రాదని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, ఆకలి, ఆత్మహత్యలు లేని, ఆడపిల్లలపై అత్యాచారాలు లేని తెలంగాణగా మారిస్తే ప్రపంచ మోడల్ గా మారుతుందని అన్నారు. కార్పోరేట్ కంపెనీల అభివృద్ధి కోసం ఆడపిల్లలను విలాస వస్తువుగా మార్చి, అందాల పోటీ పేరుతో కొన్ని కోట్ల రూపాయల ఖర్చుపెట్టి, మహిళలను ఈ ప్రభుత్వాలు



అవమానిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేయని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ, పివైఎల్ డివిజన్ నాయకులు పద్దం లక్ష్మణరావు, ఓరుగంటి శ్రీను, కురసం ముకేష్, మండల నాయకులు ఈసం శివ, వెలకం వెంకటేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మే 20న... జాతీయ కార్మిక సంఘాల సమ్మె



### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రామస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కొడులకు వ్యతిరేకంగా జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్ల పిలుపుమేరకు మే 20న దేశవ్యాప్త సమ్మెకు దిగుతున్నట్లు శంషాబాద్‌లో జరిగిన ఏఐటియుసి, సిఐటియు, ముఖ్యనాయకత్వం సమావేశం ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రామస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్,వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రామస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ కేంద్రంలో 3సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని, వీటికి వ్యతిరేకంగా ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కలిసి పెద్ద ఎత్తున మే 20న సమ్మె నిర్వహిస్తున్నామని మీడియా సామావేశంలో వెల్లడించారు.

ఈ సమ్మెను విజయవంతం చేసేందుకు ఏప్రిల్ 26న కాటేదాన్ లో కార్మిక సంఘాల జిల్లా సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులో జాతీయ కార్మిక సంఘాల, ఐఎన్టియుసి, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, టిఎన్టియుసి, ఐఎఫ్టియు, బిఆర్టియు, ఏఐయుటియుసి, జిల్లా నాయకత్వంతో పాటు అన్ని రంగాల కార్మిక నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కన్యగారి నరసింహారెడ్డి, కార్యదర్శి నర్రగిరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రామ్మోహన్ సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్,సిఐటియు మండల నాయకుడు సామిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నీటి దందాపై ఎమ్మార్వో ఉక్కు పాదం

### గండిపేట్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** అక్రమ నీటి దందా చేస్తే ఉపేక్షించేది లేదని గండిపేట్ మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలం పరిధిలో హిమాయత్ సాగర్, ఖానాపూర్ గ్రామంలో నీటి సంపులను ఏర్పాటు చేసి స్థానికులు కొందరు అక్రమ నీటి దందాకు పాల్పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న గండిపేట్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి.నీటి సంపులను తొలగించాలని తన సిబ్బందికి ఆదేశాలిచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, హిమాయత్ సాగర్‌లో 4,ఖానాపూర్ లో 5 అక్రమంగా ఏర్పాటు చేసిన నీటి సంపులను జేసిబి లతో పూడ్చి వేయించారు. నీటిజి సంపులను పూడ్చకుండ చరవాణిలో అడ్డుకునే ప్రయత్నం చేసిన నిర్వాహకులు. అవేమి పట్టించుకోకుండా నీటి సంపులను జేసిబితో పూడ్చి వేయించారు. అక్రమంగా నీటి సంపులను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను తోడిస్తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సురేష్ రెడ్డి,సుజిత్, విఆర్ఎలు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమి స్వాధీనం

### తహశీలార్ ఎండి వకీల్



**ధర్మపురి, ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎండి వకిల్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నెం.476 లో భూ అక్రమ దారులను గుర్తించి నాలుగు ప్రదేశములలో వారి తాత్కాలిక నిర్మాణాలను జెసిబి ద్వారా తొలగించి మొత్తం విస్తీర్ణం 0.24 గుంటల భూమి ప్రభుత్వ స్వాధీనం లోనికి తీసుకున్నామన్నారు. ఈ భూమిలో రక్షణ నిమిత్తం కంచే ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ఎంతటి వారినైనా సహించేది లేదని చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమములో మండల గిర్దవార్ వరలక్ష్మి, నవీన్, రెవెన్యూ సిబ్బంది సాగర్,రాజయ్య, కర్ణకర్,తిరుపతి ఉన్నారు.

# పాత పింఛన్ల పెంపు లేదు కొత్త పింఛన్ల ఊసే లేదు

### ఆసరా పింఛన్ కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులు

**మోత్కూరు, ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** ఎన్నికల ముందు వృద్దులకు ఇస్తున్న రెండు వేలను, నాలుగు వేలకు, వికలాంగులకు ఇస్తున్న నాలుగు వేల నుండి ఆరు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ సంవత్సరంన్నర గడచిన పాత పింఛన్ పెంపులేదు,కొత్త పింఛనుల ఊసే ఎత్తడం లేదని,ఇచ్చిన హామీ ప్రకారం పాత పింఛన్ పెంపును అమలు చేస్తూ,కొత్త పింఛన్ మంజూరు చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఆయన బుధవారం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వయస్సు ఉడిగిన వృద్ధులకు ఏ ఆధారం లేని పేదలకు ఆసరా పింఛన్ పెద్ద దిక్కుగా ఉందని ఎదిగిన పిల్లలు దూర ప్రాంతాలలో నివసించటంతో నిరుపేద కుటుంబాల లోని పెద్దలకు ఆసరా పింఛన్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చే ముందు ఆసరా పింఛన్ పొందే వయస్సును 60 సం.లు నుండి 57 సం. లకు తగ్గించి ఇస్తామని చెప్పినా మాట నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర గడచినా పాత పింఛన్ పెంచకపోవడం, కొత్త పింఛను ఊసే ఎత్తక పోవడం విచారకరమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్దుల, వికలాంగుల,గీత,నేత, వితంతువుల పింఛన్లను పెంచాలని గత పది సం.రాలుగా ఎదురు చూస్తున్న కొత్త వాళ్లకు కూడ వెంటనే మంజూరు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,కురిమేటి యాదయ్య,సైదులు ఉన్నారు.




### గతం మరిచిన మాజీ ఎమ్మెల్యే..

# బిఆర్ఎస్ గుండెల్లో దడ పుట్టిస్తున్న కాంగ్రెస్

**ఇల్లందు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఇల్లందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి.ఇల్లందు టౌన్ ప్రెసిడెంట్ దొడ్డ డానియల్ మాట్లాడుతూ, నిన్న జరిగిన బిఆర్ఎస్ మీటింగ్ లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ నియోజకవర్గానికి అన్ని మేమే తెచ్చామని ప్రగల్భాలు పలకడం సరైనది కాదన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దయా దాక్షిన్యాలతో ఆరోజు కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతో లింగాలలోని వెంకటరెడ్డి కుటుంబం దయవల్ల ఎంతో మంది కాంగ్రెస్ నాయకులు కష్టపడి కార్యకర్తలు నిస్వార్థంతో పని చేస్తే ఎమ్మెల్యే అయిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీని నాయకత్వాన్ని విమర్శిస్తూ నీతిమాలిన మాటలు మాట్లాడడం సిగ్గు పడేలా ఉందన్నారు.

ఆరోజు కామేపల్లి మండల ఓట్లు లేకపోతే హైదరాబాదులో టీచింగ్ చేసుకునే వారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో పార్టీ మారి అరాచక రాక్షస పాలన కొనసాగించి ప్రతి పనికి పర్సంటేజీ. కమిషన్లతో నియోజకవర్గాన్ని దోచుకున్నారని దుయ్యబట్టారు. 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికై బంగారు తెలంగాణలో భాగంగా ఇల్లందు అభివృద్ధి కోసం ఆరోజు టిఆర్ఎస్ పార్టీలో చేరి వందల కోట్లు



నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధి చేసింది స్థానిక ఎమ్మెల్యే అని అన్నారు. గతంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేసిన అభివృద్ధిని మరవని ప్రజలు 57 వేల మెజార్టీతో పట్టం కట్టడంతో గెలిచి అనేక నిధులు తెస్తూ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు.సింగరేణి కార్మికులు వలస పోకుండా చేస్తూ జెకె 5.ఓపెన్ కాస్ట్‌ను మార్చి 31లోపు బంద్ చేస్తామని యాజమాన్యం ప్రకటిస్తే మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సింగరేణి సిఎండి బలరాంను కలిసి ఇల్లందు కార్మికులను వలస పోకుండా ఆపగలిగిన ఘనత స్థానిక ఎమ్మెల్యే దే అన్నారు. ఇవి కనపడలేదా మీ కళ్ళకు అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క బిఆర్ఎస్ నేతలను ఇబ్బందులకు గురి చేయడం కేసులు పెట్టడం చేయలేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలోకి ఏ పార్టీ వాళ్ళు వెళ్లిన పనులు చేయాలని అధికారులను ఆదేశించి, ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ కల్పించారని అన్నారు. అలాంటి ప్రజా నాయకుడైన ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దొడ్డ డానియల్, బోల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఎదలపెల్లి అనసూర్య, సుదర్శన్ కోరి, సతీష్, వెంకన్న, సైదామియా, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో పర్యటించిన ఆళ్లగడ్డ డిఎస్పి



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు కలిసి బుధవారం పర్యటించారు. అనంతరం ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు కలిసి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కి సంబంధించిన మ్యాగజైన్ ను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో భద్రతా నియమాలను పాటించాలని ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల పోలీసులు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com